సాక్షి
తెలుగు దినపత్రిక

**Friday, August 27th, 2010**

# మొక్కలు నాటిన విద్యార్థులు




కార్యక్రమంలో పాల్గొన్న ఎన్‌సీసీ క్యాడెట్లు



మొక్కలు నాటుతున్న ఎన్‌సీసీ విద్యార్థులు

బెంగళూరు, న్యూస్‌లైన్ :

జైన్ యూనివర్శిటీ ఎన్‌సీసీ విద్యార్థులు 'మై ఎర్థ్ మై డ్యూటీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండర్ జీపీ అలోక్ కుహా నేతృత్వంలో విద్యార్థులు గురువారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అలోక్ కుహా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు మొక్కలను నాటాలని అలోక్ తెలిపారు. మొక్కలు వల్ల కలిగే ప్రయోజనాలపై యువకుల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. జైన్ ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రాంగణంలో ఎన్‌సీసీ విద్యార్థులు దాదాపు వెయ్యి మొక్కలను నాటారు.

కార్యక్రమంలో కమాండర్ ఎన్‌టీ కోల్‌నదిష్, కోల్ షెకావత్, డాక్టర్ బీటీ వెంకటేష్, జైన్ కాలేజీ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.